## అంతర్జాతీయ రంగస్థల సంస్థ

## ప్రదర్శనా కళల ప్రపంచ సంస్థ

## ప్రపంచ రంగస్థల దినోత్సవం 2026 – 27 మార్చ్

**సందేశ రచయిత: విల్లేమ్ డాఫో, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా**

**నటుడు, రంగస్థల నిర్మాత**

**తెలుగు(అనువాదం)**

---

## ప్రపంచ రంగస్థల దినోత్సవం 2026 విల్లేమ్ డాఫో

నేను ఒక నటుడిని ప్రధానంగా చలనచిత్ర నటుడిగా పరిచయం. కానీ నా మూలాలు రంగస్థలం లో ఉన్నాయి. నేను 1977-2003 వరకు వూసటర్ సమూహం లో (Wooster Group) సభ్యుడిగా ఉండే వాడిని న్యూ యార్క్ సిటీ (NYC) లోని ప్రదర్శనా గ్యారేజ్ దగ్గర సహజమైన ప్రదర్శనలను సృష్టిస్తూ, ప్రదర్శిస్తూ ప్రపంచం అంతటా పర్యటిస్తూ ఉండేవాడిని. నేను రిచర్డ్ ఫోరమెన్, రాబర్ట్ విల్సన్, రోమియో కేసటేలలుకి దగ్గర కూడా పని చేశాను. ఇప్పుడు, నేను వెనిస్ థియేటర్ బినలే (Venice Theatre Biennale) కు కళాత్మక దర్శకుడిని. ఈ నియామకం,ప్రపంచంలోని సంఘటనలు,ఇంకా నేను రంగస్థల కార్యాచరణకు తిరిగి రావాలనే నా కోరిక ఇవన్నీ వినూత్న సానుకూల శక్తి, రంగస్థలానికి ఉన్న ప్రాముఖ్యతపై నా నమ్మకాన్ని మరింత ధృడంగా బలపరిచాయి.

వూసటర్ సమూహం (Wooster Group), న్యూఆర్క్ ప్రాంత రంగస్థల కంపెనీ లో నిదానంగా ఆరంభమైన నా ప్రయాణంలో, మా రంగస్థలం దగ్గర జరిగే కొన్ని ప్రదర్శనలకి అప్పుడప్పుడు కొంత మంది ప్రేక్షకులు మాత్రమే వచ్చేవారు. చాలా వరకు నిబంధన ఏమిటంటే ఒక వేళ ప్రదర్శకుల కంటే ప్రజలు తక్కువ ఉంటే మేము ప్రదర్శనను రద్దు చేయటానికి ఎంచుకునేవాళ్లం.కానీ మేము ఎప్పుడూ చేయలేదు. కంపెనీ లో చాలా మంది నాటకంలో శిక్షణ తీసుకోలేదు కానీ వారు వివిధ విభాగాలకి చెందిన వారు అందరూ నాటకాన్ని నిలబెట్టటానికి కలిసి వచ్చారు – అందుకనే "ప్రదర్శన తప్పకుండా జరగాలి" అనేది నిజంగా మా ఉద్దేశ్యం కాదు, అయినా మేము ప్రజలతో సమావేశం అవ్వాలని మా బాధ్యతగా భావించాము.

మేము అప్పుడప్పుడూ పగలు, ఇంకా రాత్రి కూడా చేసిన సాధనను ప్రదర్శనలో పురోగతిగా చూపించేవాళ్ళం .మేము కొన్నిసార్లు ఒక ప్రదర్శన కోసం సంవత్సరాలు గడిపేవాళ్ళం మరోవైపు మేము పాత ప్రదర్శనలతో పర్యటిస్తూ కొనసాగేవాళ్ళం. ఒకే ప్రదర్శన మీద సంవత్సరాలు పని చేయటం ఒక్కొక్క సారి నాకు కష్టంగా అనిపించేది, ఇంక నేను సాధన కొంత వరకు ప్రయత్నించగలనని తెలుసుకున్నాను కానీ ఈ సుపరిచితమైన రచనల ప్రదర్శనలు ఎప్పుడూ ఉత్తేజపరుస్తూ ఉండేవి – తక్కువ ప్రేక్షకులు అయినా మేము చేస్తున్న పనిలో ఆసక్తి స్థాయి గురించి విమర్శనాత్మక తీర్పు ఇస్తారు. ఏమైనప్పటికీ , కొద్ది మంది ప్రజలు అయినా సరే , ప్రదర్శనని చూసే ప్రేక్షకులే రంగస్థలానికి నిజమైన అర్థాన్ని, శక్తిని ఇచ్చేది అని నాకు అర్థమయ్యింది.

జూదం ఆడే ప్రదేశంలో సంకేతం “ మీరు గెలవటానికి ఖచ్చితంగా పాల్గొనాలి ” చెప్పినట్లుగా . వాస్తవ సమయంలో ఒక సృష్టించే చర్యలో పంచుకున్న అనుభవాన్ని గుర్తుచేసుకున్నా , రూపకల్పన చేసినా కానీ అది ఎప్పటికీ వైవిధ్యమే, అదే ఖచ్చితంగా రంగస్థలానికి ఉన్న ప్రత్యక్షమైన శక్తి . సామాజికంగా, రాజకీయంగా రంగస్థలంకు ఎప్పుడూ అంత ప్రాముఖ్యత లేదు ఇంకా మనల్ని. ప్రపంచాన్ని అర్థం చేసుకోవటానికి అంత ప్రాధాన్యత లేదు .

(The “Elephant in the room”) వివాస్పద సమస్య ఏమిటంటే నూతన సాంకేతికత, సామాజిక మాధ్యమం, ఏవైతే బంధానికి హామీ ఇస్తాయి కానీ వాస్తవంగా, ప్రజలను ఒకరి నుంచి ఒకరిని విభజించి ఒంటరి వారిగాచేశాయి. నాకు సామాజిక మాధ్యమం లేకపోయినా కూడా నేను రోజు నా కంప్యూటరు వాడతాను. నాకుగా నేను ఒక నటుడిగా గూగుల్ లో వెతికాను మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ను సమాచారం కోసం సంప్రదించాను. కానీ,మానవ సంబంధ సమస్యలు పరికరాలతో సంబంధాల ద్వారా భర్తీ చేస్తాయని గుర్తించకపోతే మనం అంధకత్వంలోనే ఉంటాము. అయితే కొంత సాంకేతికత మనకు ఎంతగానో ఉపయోగపడినప్పటికీ అటు వైపు సమాచార వ్యవస్థలో ఎవరు ఉన్నారో తెలియకపోవటం అనేది అత్యంత లోతుగా పరుగులు తీస్తూ సత్యం, వాస్తవికతల సంక్షోభానికి దారి తీస్తోంది. ఒక వైపు అంతర్జాలం ప్రశ్నలు సంధించగలిగినా, రంగస్థలం సృష్టిస్తున్న అద్భుత భావాన్ని అది చాలా అరుదుగా ఆకట్టుకుంటుంది. శ్రద్ధ, ఆసక్తితో ముడిపడి మరియు నటన, ప్రతిస్పందనలో పాల్గొన్న వారి సహజ బృందంతో చేయబడిన అద్భుతం.

ఒక నటుడిగా, రంగస్థల నిర్మాతగా నేను రంగస్థల శక్తికి ఎప్పటికీ ఒక నమ్మకస్తుడిని. విభజన, నియంత్రణ, హింస పెరుగుతున్న ప్రపంచంలో, రంగస్థల నిర్మాతలుగా మన ముందు ఉన్న సవాలు ఏమిటంటే వినోదానికి అంకితమైన ఒకే ఒక ఒక వాణిజ్య సంస్థను ధ్యాస మళ్లించడం ద్వారా లేదా మూల సంస్థాగత పరంపరను కాపాడటం ద్వారా నాటక రంగంలో అవినీతిని రూపుమాపాలి, అంతేకాకుండా, ప్రజలను, సమాజాలను, సంస్కృతులను అనుసంధానించే దాని శక్తిని పెంపొందించడానికి అన్నింటికంటే మించి, మనం ఏ దిశగా పయనిస్తున్నామో ప్రశ్నించడానికి.....

శక్తివంతమైన రంగస్థలం మన ఆలోచనా విధానాన్ని సవాలు చేస్తుంది , అలాగే మనం ఆశించేవాటిని ఊహించుకునేలా మనల్ని ప్రోత్సహిస్తుంది.

మనము సంఘ జీవులం, జీవశాస్త్ర ప్రకారం ప్రపంచంతో సంబంధం ఉండేలా రూపొందించబడ్డాము. ప్రతి ఇంద్రియ అవయము ప్రశ్నించటానికి ఒక మార్గం మరియు ఈ కలయిక ద్వారా మనం ఎవరు అనే ప్రశ్నకు గొప్ప నిర్వచనాన్ని సాధిస్తాము. కథ చెప్పడం, సౌందర్యమైన,భాష ,కదలిక, దృశ్య రూపకల్పన ద్వారా – రంగస్థలం ఒక సంపూర్ణ కళా రూపంగా గతంలో ఏమిటి, ప్రస్తుతం ఏమిటి, భవిష్యత్తులో ప్రపంచం ఎలా ఉండబోతుందో మనకు అర్థమయ్యేలా చేస్తుంది.

**ఆంగ్ల మూలం, రచయిత: విల్లేమ్ డాఫో**
**తెలుగు అనువాదం: డా. పి. వి. రాధిక**
**విజయవాడ, ఆంధ్రప్రదేశ్.**

**Original Author of the Message Willem DAFOE, USA**
**Actor, Theatre Maker.**

**Translation into TELUGU:**
**Dr.P.V. Radhika**
**Vijayawada, Andhra Pradesh.**